
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 । కనిష్ఠం 15.2


● జిల్లాకు తరలిస్తున్న స్టీల్, సిమెంట్ వాహనంతో మహారాష్ట్ర సిబ్బంది


'ట్రేడ్‌లైసెన్స్ లేని వారిపై చర్యలు తీసుకోవాలి'

నార్నూర్, డిసెంబరు25(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని ప్రైవేట్ వ్యాపారస్థులు మార్కెట్ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి లైసెన్స్ లేకుండా రైతులు తీసుకొచ్చిన పత్తి పంటను అతితక్కువ ధరకే కొనుగోలు చేస్తున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పలు ప్రైవేట్ దుకాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామీణప్రాంతాల నుంచి రైతులు, మహిళ రైతులు తాము పండించిన పంటలను తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి ప్రైవేట్ వ్యాపారస్థులను ఆశ్రయించి వారికి అతి తక్కువ ధరికి అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు ఆర్థికంగా బలహీనత చెంది రైతులు నష్టపోయిన పరిస్థితి ఉందన్నారు. ప్రైవేట్ వ్యాపారస్థులు ప్రభుత్వ పరిధిలో ఉన్నటువంటి మార్కెట్ అధికారుల నుంచి లైసెన్సును తీసుకుని తమ తమ షాప్‌లలో గుర్తింపు కార్డులను అతికించవల్సిన అవసరం ఉందని, లైసెన్స్‌లేని వ్యాపారస్థులు మాత్రమే రైతులు తెచ్చిన పంటని అతి తక్కువ ధరకి కొనుగోలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మార్కెట్ అధికారుల నుంచి ఎలాంటి లైసెన్స్‌లేని వ్యాపారస్థుల పై చర్యలు తీసుకొని వారి పై కఠిన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. వారి వెంట రైతులు నర్మదా, గౌతమ్, దుర్గగోపి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

యువతలో ప్రతిభను వెలికి తీయాలి

● ఎస్సై అప్పారావు

బజార్‌హత్నూర్, డిసెంబర్ (ఆంధ్రజ్యోతి) 25: యువ తరంలో దాగి ఉన్న సాంప్రదాయ క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు గ్రామీణ క్రీడా పోటీలు దోహదప దుతాయని మండల ఎస్సై అప్పారావు అన్నారు. బుధ వారం అనిల్‌జాదవ్ యువసేనా ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకుడు భగత్ వినోద్ స్మారకార్థం కబడ్డీ టోర్నీని ఎస్సై అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ గ్రామీణ సాంప్రదాయ క్రీడలు దోహదపడుతాయని సీనియన్ బీఆర్‌ఎస్ నాయకులు చిల్కూరి భూమన్న అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొనిందె రాజారాం, నాయకులు లక్ష్మణ్, అజయ్, జనార్దన్, తరుణ్, శ్రీనివాస్, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.


● అక్రమంగా మహారాష్ట్ర నుంచి జిల్లాకు తరలిస్తున్న సిమెంట్ బ్యాగులు

● జిల్లాకు తరలిస్తున్న స్టీల్ ఇనుప చువ్వలు


- జిల్లాలో యథేచ్ఛగా స్టీల్, సిమెంట్ అక్రమ వ్యాపారం
- మహారాష్ట్రలోని పాటన్‌బోరీ కేంద్రంగా సాగుతున్న వైనం
- సరిహద్దు చెక్‌పోస్టుల్లో కరువైన తనిఖీలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వ్యాపారులు
- అంతా 'మామూళ్లు'గానే తీసుకుంటున్న వాణిజ్య పన్నుల శాఖ అధికారులు

జోరుగా.. జీరో దందా

ఆదిలాబాద్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్రతో జిల్లాకు పలు రకాల వ్యాపార సంబంధాలు ఉన్నాయి. దీంతో నిత్యం జిల్లా సరిహద్దుల గుండా రాకపోక లు సాగుతాయి. ప్రస్తుతం ఇంటి నిర్మాణ ఖర్చులు భారీగా పెరిగి పోవడంతో పలువురు యజమానులు స్టీల్, సిమెంట్‌ను అడ్డదారుల్లో చౌకధరలకు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకుంటున్న వ్యాపారులు అందినకాడికి దండుకునేందుకు కొత్త ఎత్తుగడలను వేస్తున్నారు. అడ్డదారుల్లో నేరుగా ఇంటి నిర్మాణం వద్దకే స్టీల్, సిమెంట్‌ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా.. తెలియనట్లుగా వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. స్థానిక వ్యాపారులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా.. పట్టించుకోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా అధికారుల కనుసన్నల్లోనే అక్రమ దందాలు సాగుతున్నా.. అడ్డుకోక పోవడంపై పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లాకేంద్రంలో జీరో బిల్‌తో స్టీల్, సిమెంట్‌ను డంపు చేస్తున్నారిలా..


పాటన్‌బోరీ నుంచి సరఫరా

మహారాష్ట్రలోని పాటన్‌బోరీ నుంచి నిత్యం జిల్లాకు అక్రమ మార్గంలో స్టీల్, సిమెంట్‌ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పాటన్‌బోరీకి చెందిన ఓ బడా వ్యాపారి జిల్లాలో తమ ప్రతినిధుల ద్వారా జీరో వ్యాపారానికి తెరలేపుతున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంతో పాటు బేల, జైనథ్, తలమడుగు, తాంసి, భీంపూర్, బోథ్ మండలాలకు యథేచ్ఛగా ఇంటి నిర్మాణ సామగ్రిని తరలిస్తున్నారు. రాత్రీ, పగలు అనే తేడా లేకుండా ఐచర్ వాహనాలలో ఆర్డర్లపై సిమెంట్, స్టీల్‌ను తరలిస్తున్నారు. ఎలాంటి బిల్లులు, అనుమతులు లేకుండానే అడ్డగోలు దందాకు ఎగబడుతున్నారు. ఇంటి నిర్మాణం చేపడుతున్న యజమానులు నేరుగా పాటన్‌బోరీ వెళ్తూ.. ఇంటి నిర్మాణ సామగ్రిని కొనుగోలు చేస్తున్నారు. ధరల్లో భారీగా తేడాలు ఉండడంతో మహారాష్ట్ర స్టీల్, సిమెంట్‌ను కొనుగోలు చేసేందుకే ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అలాగే ఇంటి వరకు ఫ్రీ డెలివరీ కావడంతో ఖర్చు భారం తగ్గుతోందన్న ఉద్దేశంతో ఆర్డర్లు ఇస్తున్నారు. కానీ ఇదంతా అక్రమ దందా అని తెలిసినా.. అధికారులు అడ్డుచెప్పక పోవడంతో పాటన్‌బోరీ సిమెంట్ వ్యాపారి ఆగడాల కు అడ్డూఅదుపు లేకుండా పోతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

> **జిల్లాలో..**
> యథేచ్ఛగా అక్రమ వ్యాపారం సాగుతున్నా.. అధికారులు అడ్డుచెప్పడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు సరిహద్దు మండలాల్లో జోరుగా జీరో దందా సాగుతోంది. అయినా తమకేమీ పట్టనట్లుగా వాణిజ్య పన్నుల శాఖ అధికారుల తీరు కనిపిస్తోంది. ఏదైనా ఫిర్యాదు వస్తేనే హడావుడి చేస్తున్నా.. ఆపై అంతా మాములుగానే మారిపోతోంది.

కొరవడిన నిఘా

జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసినా.. మామూళ్లతోనే సరిపెట్టుకుంటున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్ర జిల్లా సరిహద్దుల్లో బేల శంకర్‌గూడ, తలమడుగు మండలం లక్ష్మీపూర్, బోథ్ మండలం గన్‌పూర్, జైనథ్ మండలం బోరజ్ వద్ద తనిఖీ కేంద్రాలు ఉన్నా.. వాటి పని తీరు నామమాత్రంగానే మారింది. అక్రమ దందాలను అడ్డుకోవాల్సిన అధికారులే ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. వ్యాపారులు నెలనెలా ఇస్తున్న మామూళ్లతోనే చెక్‌పోస్టు అధికారులు సరిపెట్టుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు అధికారులైతే మామూళ్ల వసూళ్ల కోసం ప్రైవేట్ సిబ్బందిని నియమించుకుని అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. చెక్‌పోస్టు అధికారులతో రహస్య సంబంధాలను పెట్టుకుంటున్న వ్యాపారులు అడ్డగోలుదందాలకు ఎగబడుతున్నారు. అదేవిధంగా సరిహద్దు చెక్‌పోస్టుల్లో సరైన నిఘా లేకపోవడంతోనే జిల్లాలో యథేచ్ఛగా అక్రమ వ్యాపారాలు కొనసాగుతున్నాయి. అధికారులు పక్కందీగా తనిఖీలు నిర్వహిస్తే జిల్లాలో జీరో దందా ఎలా సాగుతుందో? అధికారులకే తెలియాలి మరీ..!!

జీఎస్టీ ఎగవేత

జీరో వ్యాపారంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. నిత్యం కోట్ల రూపాయల వ్యాపారం సాగుతున్నా.. నయాపైసా ఆదాయం రావడం

(తరువాయి 6వ పేజీలో...)

భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు


ఉట్నూర్‌లో కేక్‌కట్ చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే


క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్


చర్చి ఫాదర్‌కు కేక్ తినిపిస్తున్న ఆత్రం సుగుణ

ఉట్నూర్, డిసెంబరు25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు 100 శాతం రాయితీతో కూడిన సబ్సిడీ రుణాలను త్వరలో ఇవ్వ నున్నట్లు ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మబొజ్జుపటేల్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండలంలోని దంతనపల్లి చర్చితో పాటు మండల కేంద్రంలోని సీఎస్ఐ, బేతేస్థా, మెరియా చర్చి లలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్‌కట్ చేసి ఇరువురికి తినిపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని దంతనపల్లి, బీర్సాయిపేట, లక్కారం, ఉట్నూర్, షాంపూర్, పులిమడుగు ప్రాంతాలలో ఉన్న క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా హిందువులు, ముస్లింలు క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఆదిలాబాద్‌అర్బన్ : క్రిస్మస్ వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేశారు. జిల్లాలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా పలు చర్చిలు భక్తుల ప్రార్థనలతో కిటకిట లాడాయి. రాత్రి నుంచే క్రైస్తవ సోదరులు పెద్దఎత్తున బైబిల్ పఠిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాగా జిల్లావ్యాప్తంగా క్రైస్తవ ఆలయాలను విద్యుత్ కాంతులతో అలంకరించడంతో ఆలయాలన్నీ మిరుమిట్లు గొలిపాయి.

ఇంద్రవెల్లి : క్రిస్మస్ వేడుకలు మండల కేంద్రంలో క్రైస్తవులు బుధవారం ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి హోలీట్రినిటీ క్యాథలిక్ చర్చీలో వేడుకలు ప్రారంభించారు. చర్చి ఫాదర్ పీఎల్. జోసెఫ్ ఆధ్వర్యంలో బైబిల్ పఠనం, దైవప్రార్థనలు, క్రీస్తు ప్రవచనాలు చేశారు. యేసుక్రీస్తు ఆశీస్సులతో అంతా సుఖశాంతులతో ఉండాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ నాయ కురాలు ఆత్రం సుగుణ అన్నారు. బుధవారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని స్థానిక చర్చిలో కేక్‌కట్‌చేసి చర్చి ఫాదర్‌కు తినిపిస్తూ క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పంతులు రాజేశ్వర్, నరవేట్ల విజయ్, సుంకె చందు, శాంతపురం రాజేశ్వర్, తుంగపిండి నితేష్, పెద్దిరెడ్డి రాజ్‌కుమార్, సుంకె విజయ, కత్తి తార, కాంపెల్లి రాజవ్వ పాల్గొన్నారు.

గుడిహత్నూర్: అన్ని చర్చీలను విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా చర్చిలలో పాస్టర్లు క్రీస్తు సందేశాలను వినిపించి పాటలు పాడారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

సిరికొండ: సిరికొండలోని బేతెస్థ ప్రార్థన మందిరంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ డి.జె కర్యా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి భక్తులకు మహోన్నతమైన యేసు సందేశాలను వినిపించారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బోథ్ : మండలంలో బుధవారం క్రిస్మస్ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అన్ని గ్రామాల చర్చలలో క్రిస్మస్ వేడుకలు జరుపుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బోథ్ మండల కేంద్రంలోని హార్వేస్టర్ చర్చిలో జరిగిన వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసఫ్ డాక్టర్ పీటర్ నాయక్ క్రిస్మస్ సందేశాన్ని చదివి వినిపించారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నేరడిగొండ : క్రిస్మస్ పండుగ సందర్భంగా నేరడిగొండ మండల కేంద్రంలో గల చర్చ్‌లో జరుగుతున్న క్రిస్మస్‌వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్‌కట్ చేసి అందరికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్‌జాదవ్‌కి చర్చ్‌సభ్యులు శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

జైనథ్ : మండలంలోని సిర్సన్న, ఉమ్రిగూడ తదితర గ్రామాలతో పాటు మండల కేంద్రమైన జైనథ్‌లో బుధవారం క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి పిల్లలకు పలకలు పుస్తకాలను అం దజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు పెద్దలకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జైనథ్ ఫాదర్ జోష్, సిస్టర్ అగ్నేష్, టీసా శరణ్ లతో పాటు పిల్లలు, మహిళలు పాల్గొన్నారు.

నార్నూర్: మండల కేంద్రంలో ఇందిరానగర్‌లో చర్చిలో క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రార్థనా మందిరంలో క్రైస్తవసోదరుల సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీసర్పంచ్ బి.గజానంద్‌నాయక్ పాల్గొని క్రైస్తవప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌కట్ చేసి పాస్టర్‌కి తినిపించారు. వారి వెంట నాయకులు చర్చిపాస్టర్ కోరల మహేందర్, ప్రవీణ్‌రాథోడ్, కయ్యుం పాల్గొన్నారు.

తలమడుగు : క్రైస్తవ సోదరుల ముఖ్య పండుగ అయిన క్రిస్మస్ పండుగను బుధవారం మండలంలోని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కొత్తూరు చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు దేవుని స్తోత్రాలు క్రైస్తవ సోదరులు ఆలకించారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను చర్చి ఫాదర్ భరత్ ప్రారంభించి అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుక్రీస్తు చూపిన సన్మార్గంలో నడుచుకోవాలని కోరారు. అనంతరం చర్చిలో ఆటలు, పాటలు పాడుతూ ఆనందోత్సల మధ్య పండుగను జరుపుకున్నారు.

బోథ్ : మండలంలో బుధవారం క్రిస్మస్ పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అన్ని గ్రామాల చర్చలలో క్రిస్మస్ వేడుకలు జరుపుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బోథ్ మండల కేంద్రంలోని హార్వేస్టర్ చర్చిలో జరిగిన వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిసఫ్ డాక్టర్ పీటర్ నాయక్ క్రిస్మస్ సందేశాన్ని చదివి వినిపించారు. కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన క్రైస్తవులు పాల్గొన్నారు.


క్రీస్తు సందేశాన్ని వివరిస్తున్న బిషప్




ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదు

● సీఆర్టీల సంఘం జిల్లా అధ్యక్షుడు


ఐటీడీఏ ముందు నిరవధిక సమ్మె చేస్తున్న సీఆర్టీలు

ఉట్నూర్, డిసెంబరు25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా లోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్సి టీచర్లు నిర వధిక సమ్మె సమస్యలు పరిష్కరించే వరకు ఆపేది లేదని సీఆర్టీల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి వంశీలు అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ముందు గిరిజన సంక్షేమ సీఆర్టీలు నిర్వ హిస్తున్న నిరవధిక సమ్మె బుధవారం పదోరోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఏళ్లకు పైగా సీఆ ర్టీలుగా పనిచేస్తున్న గిరిజన నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగభద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే సీఆర్టీ లకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సీఆర్టీలకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం, మినిమం టైం స్కేల్ కల్పించాలని, మహిళ సీఆర్టీలకు 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్టీల సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు గోడం శ్రీనివాస్, వినంతరావు, సోమేశ్వర్, కమలాకర్, రామ్‌చందర్, విద్యారాణి, వందన, శంకర్, విజేష్, బాబురావ్, శ్రీనివాస్, మునినాయక్, బద్దులాల్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సేవలను వినియోగించుకోవాలి

● ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి



ఫైళ్లను తనిఖీ చేస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

తాంసి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పోలీసుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ డీఎస్పీ లక్కిరెడ్డి జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం తాంసి పోలీస్‌స్టేషన్ పనితీరుపై ఆయన పరిశీలించారు. ముందుగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పోలీసుల పనితీరు ఎలా ఉందో క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో ఉన్న ఫైళ్ళను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత క్షణికావేశంతో గొడవలకు దిగి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. విద్యావంతులైన యువత మూఢ నమ్మకాల పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లోకి వచ్చే కొత్త వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. పోలీసులు వారి వారి విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. విధుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామాల్లో అక్రమ మద్యం గాని జరుగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. రాత్రి సమయాల్లో గస్తీ తిరగాల్సిన బాధ్యత కూడా పోలీసులపై ఉందని వివరించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు మర్యాదచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాధిక ఉన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు ఎమ్మెల్యే సంఘీభావం


సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు ఎమ్మెల్యే సంఘీభావం

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : తాము అధికారంలోకి వస్తే చాయ్ తాగేలోపు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇంకా చాయ్ తాగడం లేదని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో సమగ్ర శిక్షా ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసన బుధవారం 16వ రోజుకు చేరుకుంది. దీక్షా శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉద్యోగులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆలోచనతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. వచ్చిన తెలంగాణలో పదేండ్ల పాటు ఎలాంటి అభివృద్ధి, ఉద్యోగులతోపాటు నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వాన్ని గద్దె దించుతే హక్కులు సాధించుకోవచ్చని కాంగ్రెస్‌ను గెలిపిస్తే గత ప్రభుత్వంలాగే కాంగ్రెస్ పాలన సాగుతోందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, ఎగ్రాల నగేష్, వేణుగోపాల్, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్, పార్థసారథి, దేవదర్శన్,ప్రకాష్, ప్రియాంక, రాజన్న, శ్రీకాంత్, భోజన్న పాల్గొన్నారు. ఇదిలా ఉంటే ఉద్యోగుల చైర్మన్ సంద అశోక్, తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు శివకుమార్, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శులు ఏ.నవీన్‌కుమార్ సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీకి అనుగుణంగా సమస్యలను పరిష్కరించాలని అప్పటి వరకు సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టీటీయూ జిల్లా అధ్యక్షులు సోగాల సుదర్శన్, సంఘం అధ్యక్షులు నర్సింలు, ఓం ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు సంఘం అధ్యక్షులు సంజీవ్, కార్యదర్శిధర్మయ్య టీఎన్జీఓ బాధ్యులు తిర్మల్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిల్లా మెప్మా కమిటీ ఎన్నిక

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెప్మా)ఆదిలాబాద్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులిదేవేందర్ ముదిరాజ్ తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా లంకటి మహేశ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా ఓరగంటి శ్రీనివాస్‌ముదిరాజ్‌లను ఎన్నుకున్నారు.

గిరిజనులకు దుప్పట్ల పంపిణీ



ఆదివాసీ గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తలమడుగు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రోజురోజుకూ చలి తీవ్రత పెరగడంతో దుప్పట్లు పంపిణీ చేశారు. షిరిడిసాయి సేవా సొసైటీ ఆధ్వర్యంలో సాయి లింగి వృద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు దెబ్బడి అశోక్ ఆధ్వర్యంలో మండ లంలోని లక్ష్మంపూర్, పెండలవాడా, దేవిజీగూడ, మర్రి పల్లె, కుచలాపూర్ తదితర ఆదివాసీ గిరిజన గ్రామాల్లో గల గిరిజనులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు.



పేద గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉట్నూర్‌లో...

ఉట్నూర్, డిసెంబరు25 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు మానాల వెంక టయ్య లింగమ్మ స్మారకార్థం పేద గిరిజనులకు దుప్పట్ల పంపిణీ చేశారు కుటుంబ సభ్యులు. బుధవారం ఉట్నూర్ మండలంలోని బీర్‌సాయిపేటలో వారి కుమారులు మానాల సత్యనారాయణ అంజనేయులు, కుమార్తెలు విజ యలక్ష్మి సదాలక్ష్మి జ్యోతిలక్ష్మి దుప్పట్లు పంపిణీ చేశారు.

సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

● ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్‌రూరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల సమస్యలతోపాటు సామాజిక కార్యక్రమాలు టీయూటీఎఫ్ చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. బుధవారంఎమ్మెల్యే క్యాంపులో టీయూటీఎఫ్ నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం 2025కు సంబంధించిన సం ఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధనలు అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, జలందర్ సింగ్, ఉపాధ్యక్షులు ప్రఫుల్ చందర్ రెడ్డి, మండలాల బాధ్యులు రాథోడ్ బలిరాం, ముసుకు సంజీవ్‌రెడ్డి, పెంట చంద్రమోహన్, లింగారెడ్డి, పండరినాథ్, నాగన్న, చాట్ల స్వామి, భోజారెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

శివ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

నేరడిగొండ, డిసెంబరు25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజుల్‌తండా లో శివ హనుమాన్ విగ్రహాప్రతిష్ఠాపన కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ సంతపూజ్య లింబాజి మహారాజ్ ఆడే గజేందర్‌తో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ఖ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ మాట్లాడుతూ అందరు భక్తి మార్గంలో నడుచుకోవాలని ఆధ్యాత్మికతోనే మానసికోల్లాసం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రేమ్‌సింగ్ మహారాజ్, సూరాజ్ మహారాజ్, రాంసింగ్ మహారాజ్, మంగలచంద్ మహారాజ్, గులా బ్‌మహారాజ్, దారియావ్‌సింగ్ మహారాజ్ పాల్గొన్నారు.



మోటార్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

లబ్ధిదారులకు మోటార్ల పంపిణీ

తాంసి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): దళిత బస్తీ లబ్ధిదారులకు దాదా పు మూడులక్షల విలువ చేసే సీఆర్‌ఐ మోటార్స్ పంప్స్, స్టార్టర్ బోర్డు వా టికి సంబంధించిన పరికరాలను బుధవారం పంపిణీ చేశారు. గతంలో బీ ఆర్‌ఎస్ పార్టీ బోర్లు వేశారు. సంబంధిత లబ్ధిదారులకు వీటిని అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, మాజీ సర్పంచ్ ఆండేఅశోక్, సొసైటీ డైరెక్టర్ చంద్రన్న, బీఆర్‌ఎస్ పార్టీ సెక్రటరీ గంధం రమణ, సీనియర్ నాయకులు మల్లయ్య, ఆండే ఆనంద్, మాజీ ఎంపీటీసీ విలాస్, ఆశన్న, కెమె సాయినాథ్, లక్ష్మీపతి, నారాయణ, శ్రీకాంత్, రవి, బీ ఆర్‌ఎస్ నాయకులు, దళిత బస్తీ లబ్దిదారులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళులు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా బుధవారం బీజేపీ నిర్మల్ జిల్లా కార్యాలయంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వాజ్ పేయి జీవిత చరిత్రను తెలియజేస్తూ ఫోటో ప్రదర్శన నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కే. అంజు కుమార్ రెడ్డి, నాయకులు మాట్లాడుతూ... వాజ్‌పేయి హయాంలో దేశం అభివృద్ధి పథంలో పయనించిందన్నారు. విలువలకు కట్టుబడి రాజకీయ విజ్ఞత ప్రదర్శించిన మహామేధావి వాజ్‌పేయి అని ఆయన దేశానికి అందించిన సేవలు కొనియాడారు. వాజ్‌పేయి అడుగు జాడల్లో ప్రతిఒక్క కార్యకర్త నడవాలని పిలుపునిచ్చారు. అయ్యన్నగారి భూమయ్య, రాంనాథ్, సామ రాజేశ్వర్‌రెడ్డి, మేడిసెమ్మెరాజు, ఆడెపు సుధాకర్, ఒడిసెల అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

పదవులకు ఆశ పడని నిశ్వార్థపరుడు వాజ్‌పేయి

భైంసా, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మాజీ ప్రధాన మంత్రి అటల్ బీ హారి వాజిపేయి పదవులకు ఆశ పడకుండా నిశ్వార్థంగా పని చేశారని ముధోల్ ఎమ్మెల్యే రామరావుపాటిల్ అన్నారు. బుధవారం రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసా పట్టణంలోని ఎస్‌ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో జయంతి వే డుకలను నిర్వహించారు. వాజిపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘ న నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరావుపాటిల్ మాట్లా డుతూ మాజీ ప్రధాని వాజిపేయి భారత దేశ వైభవాన్ని, నైతిక విలువల ను ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావుపాటిల్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించి ఘన నివాళులర్పించారు.

తానూర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం తానూర్‌లో బుధవారం భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బీహారి వాజ్‌పేయి 100వ జయంతి వేడుకలను మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై దళిత సంఘాల నిరసన



ఆందోళన చేస్తున్న దళిత సంఘాల నాయకులు

నార్నూర్, డిసెంబరు25 (ఆంధ్రజ్యోతి):డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పైన అను చిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయాలని, మండల కేంద్రంలో దళిత కులసంఘాలు భారీ ఎత్తున అంబేద్కర్‌చౌక్ నుంచి స్థానిక గాంధీచౌక్ వరకు సమ్మాన్ మార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంతారావు దుర్గే చంద్రశేఖర్ లోకండే మాట్లాడుతూ అంబేద్కర్ పేరు లక్షల, కోట్ల సార్లైన నిత్యం స్మరిస్తునే ఉంటామని తెలిపారు. అంబేద్కర్ మాకు ఆరాధ్య దైవమ న్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రయత్నిస్తుందని, మనుస్మృతి అమ లు చేసేందుకు బీజేపీ, సంఘ్ పరివార్ కుట్ర చేస్తుందని ఆరోపించారు. తక్షణమే అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అమిత్‌షా పై చర్యలు తీసుకునేంత వరకు దళిత సంఘాలు ఐక్యంగా పోరాటాలు చేస్తాయి వెల్లడించారు. దేశ ప్రజలందరు సమైక్యంగా పోరాడి బీజేపీ నేతలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వారి వెంట గ్రామస్థులు బాలాజికాంబ్లి, చరణ్, కేశవ్‌చరణ్‌సునిల్ సాయి మైనార్టీ నాయకులు రుక్మబాయి, మైనుబై తదితరులు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా అయ్యప్ప పల్లకి సేవ



ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

తాంసి, డిసెంబరు 25 (ఆంధ్ర జ్యోతి): స్వామి యే శరణం అయ్యప్ప అంటూ... శరణుఘోషతో తామ్సీ గ్రామం మారు మోగింది. బుధవారం తాంసి మండలకేంద్రంలో అయ్యప్ప స్వాములు పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద యం ఏడుగంటలకు ప్రారంభమైన ఈ పల్లకి శోభాయాత్ర మధ్యాహ్నం వరకు కొనసాగింది. అయ్యప్పస్వామి భక్తి గీతాలు పాడుతూ గ్రామం లోని పురవీధుల గుండా తిరుగుతూ అయ్యప్ప స్వామిని పల్లకిలో ఊరేగించారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ నామాలు పలుకుతూ అయ్యప్పస్వాములు నృత్యాలు చేస్తూ భాజాభజంత్రీల మధ్య కన్నులపండుగ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుటా రు. స్థానిక రామేశ్వర ఆలయం నుంచి ప్రారంభ మైన ఈ పల్లకి పురవీధుల గుండా తిరుగుతూ సన్నిధానానికి చేరుకుంది. గ్రామస్తులు పలువురు కానుకలను సమర్పించుకున్నారు. మొక్కులు చెల్లించుకుని అయ్యప్పస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి పల్లకి ఉంటుం దని ముందుగానే గ్రామస్తులకు సమాచారం అం దించడంతో వాకిళ్లను అలికి ముగ్గులు వేశారు. అయ్యప్ప స్వాములకు కాళ్ళు కడిగి పాదాభివందనాలు చేసుకున్నారు. అనంతరం భిక్ష కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు.

పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గుడిహత్నూర్, డిసెంబరు 25 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని శాంతపూర్‌లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల్ గౌడ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ మహోత్స వంలో బుధవారం బోథ్ ఎమ్మెల్యే అని ల్‌జాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ అయ్యప్ప స్వామి మాలధరించి అత్యంత భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో దీక్ష చేయడం అందరికి సాధ్యం కాదని అతి కొద్దిమందికే ఈ అవకాశం రావడం వారి అదృష్టమన్నారు. కార్య క్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, అయ్యప్ప దీక్ష పరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: మండల కేంద్రంలో బుధవారం అయ్యప్ప స్వాములు నిర్వహించిన అయ్యప్ప పల్లకి ఊరేగింపులో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి పల్లకి ఊరే గింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లకి ఎత్తుకొని స్వాములతో కలిసి ఊరేగింపులో భాగమయ్యారు. అడుగడుగునా పల్లకి ఎత్తుకున్న స్వాముల పాదాలకు బొట్టులు సమర్పిస్తూ ఊరేగింపులలో గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ మాట్లా డుతూ అయ్యప్ప ఊరేగింపు లో పాల్గొనడం అదృష్టంగా ఉందని తాను కూడా అయ్య ప్పమాల వేశానని గుర్తుచే సుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్‌సజన్, లెక్చరర్ల సంఘం రాష్ట్ర కార్య దర్శి జాదవ్‌బలరాం, మాజీ సర్పంచ్‌పెంటరమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, గులాబ్, సురేందర్, ఎలుక రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లకి సేవలో పాల్గొన్న

బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జీ ఆడే గజేందర్

నేరడిగొండ: మండల కేంద్రంలో అయ్యప్ప సేవ సమి తి ఆధ్వర్యంలో బుధవారం నిర్వ హించిన అయ్యప్ప పల్లకి సేవ లో ముఖ్యఅతిథిగా హాజరైన బోథ్‌నియోజక వర్గ ఇన్‌చార్జీ ఆడేగజేందర్ స్వాములతో కలిసి పల్లకి ఎత్తుకొని స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్పను కొలిచారు. దీంతో నేరడిగొండ అంతటా అయ్యప్ప నామ స్మరణతో మారుమోగింది. కార్యక్రమాన్ని నిర్వహించిన అయ్యప్ప సేవ సమితి సభ్యులను అభినం దించారు.



అయ్యప్ప పల్లకిసేవలో ఆడే గజేందర్

జోరుగా సాగుతున్న జీరో దందా

(5వ పేజీ తరువాయి...)

లేదని తెలుస్తుంది. నిబంధనల ప్రకారం సిమెంట్ అమ్మకాలపై 28 శాతం, స్టీల్ అమ్మకాలపై 18 శాతం జీఎస్టీని చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో సిమెంట్‌పై కేంద్రానికి 14 శాతం, మరో 14 శాతం రాష్ట్ర ప్రభు త్వానికి జీఎస్టీ పన్నుల రూపంలో వెళ్తుంది. అలాగే స్టీల్‌పై కేంద్రానికి 9 శాతం, రాష్ట్రానికి మరో 9 శాతం జీఎస్టీని చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇదేమీ పట్టించుకోకుండా కొందరు వ్యాపారులు జీరో దందాకు ఎగబడుతు న్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. రూ.300 ధర ఉన్న ఒక్కో సిమెంట్ బ్యాగుపై దాదాపు రూ.84 వరకు ఎగవేస్తున్నారు. అదే విధం గా ఒక టన్ను స్టీల్‌కు రూ.9వేలకు పైగా జీఎస్టీ చెల్లించాల్సి ఉన్న వ్యాపారులు అవేమీ పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో ఆదాయం సమకూరుతున్న రాష్ట్ర ప్రభుత్వానికే నష్టం వాటిల్లు తుంది. నిత్యం లక్షల రూపాయ ల జీఎస్టీ పన్నును ఎగవేస్తున్నారు. అయినా జిల్లా అధికారులు తేలికగానే తీసుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

గ్రామాభివృద్ధి కమిటీకి సన్మానం



వీడీసీ సభ్యులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఇచ్చోడ, డిసెంబరు, 25(ఆంధ్రజ్యోతి): ఇచ్చోడ పట్టణంలో నూత నంగా ఎన్నుకున్న గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులను బుధవారం ఇచ్చోడ శ్రీ ధర్మశాస్త్ర ఆలయ ప్రాంగణంలో కమిటీసభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అయ్యప్ప మాలధారులు మాట్లాడుతూ.. నూత నంగా కొలు వుదీరిన పాలకవర్గం గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసు కోవాలని పట్టణ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు పెరుమాండ్ల నారాయణ, గౌరవ అధ్య క్షుడు అన్నెల లక్ష్మణ్, కార్యదర్శి రేణిగుంట సురేష్, అయ్యప్ప ఆలయ కమి టీసభ్యులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి చెన్నాల మల్లేశ్వర్‌రెడ్డి, సువర్ణ మహాదే వ్, కొండ హరిప్రసాద్, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన శబరిమాత ఆశ్రమ సభ్యులు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బోథ్ శబరిమత ఆశ్రమ సభ్యులు

బోథ్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమం సభ్యులు బుధవారం శాసనసభ్యులు జాదవ్ అనిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శబరిమాత ఆశ్రమ షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు శబరిమాత చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను శబరిమాత ఆశ్రమాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని భక్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సురేందర్ యాద వ్‌మాల మహానాడు మండల అధ్యక్షులు ఎలుకరాజు, యూత్ అధ్యక్షులు ప్రవీణ్‌లు ఉన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళి



ఉట్నూర్‌లో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



నివాళులర్పిస్తున్న నాయకులు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్‌పాయ్‌కి జిల్లాతో మంచి సంబంధం ఉందని, జాతీయ రహదారి నిర్మాణంతోపాటు సుజలధార పథకానికి బేల మండలం నుంచి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో వాజ్‌పాయ్ శత జయంతి వేడుకలను నిర్వహించారు. ముదుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దేశానికి, జిల్లాకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రధానిగా ప్రతిపక్ష నాయకుడిగా పార్లమెంటరీయన్‌గా భారత దేశానికి అనేక సేవలు అందించారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, వేణుగోపాల్, లాలా మున్న, జ్యోతిరెడ్డి, మయూర్ చంద్ర, ప్రవీణ్, బీంసెన్ రెడ్డి, రాకేష్, సోమ రవి పాల్గొన్నారు.

అన్నదానం, పండ్ల పంపిణీ

తలమడుగు: మండలంలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకురాలు, మాజీ జడ్పీ చైర్పన్ చిట్యాల సుహాసిని రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్‌కి ఆదిలాబాద్ జిల్లాతో మంచి సంబంధం ఉంద న్నారు. దేశ ప్రధానిగా, ప్రతిపక్ష నాయకుడిగా ఈ దేశానికి అనేకమైన సేవలు అందించి ఉత్తమ పార్లమెం టరీగా ప్రశంసలు పొందిన మహనీయుడు అటల్ బిహారీ వాజ్‌పాయ్ అన్నారు. అదే విధం గా సాయిలింగ వృద్ధాశ్రమంలో వృద్ధుల కోసం ఆనాథ ఆశ్రమంలో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం వృద్ధులకు అన్నదానం, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో సాయిలింగి వ్యవస్థాపక అధ్య క్షుడు దెబ్బడి అశోక్, బీజేపీ తలమడుగు మండల అధ్యక్షుడు బోనగిరి స్వామి, మాజీ జడ్పీటీసీ జక్కుల ప్రభాకర్, మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్, బీజేపీ ఉపాధ్యక్షులు నక్క ధనుంజయ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల దేవ న్న, బీజేపీ మోర్చా మండల అధ్యక్షులు దాతాజీ కిరణ్, వృద్ధాశ్రమం పురుషోత్తం, ఇన్‌చార్జి అశోక్, రవీందర్‌రెడ్డి, నాగార్జున రెడ్డి, అశోక్, లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భీంపూర్: మండల కేంద్రం భీంపూర్‌లో బుధవారం భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయం తి వేడుకలను మాజీ ఎంపీ టీసీ పాండురంగ్, బీజేపీ మండల యూత్ నాయకుడు కామన్ కార్ సంజీవ్ ఆధ్వర్యంలో నా యకులతో కలిసి ఘనం గా నిర్వహిం చారు. అటల్‌జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా అటల్ బిహారి వాజ్‌పేయి దేశం కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.



వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

ఉట్నూర్: భార తీయ జనతా పార్టీ అగ్రనేత అధికారంలో భారతీయ జనతా పార్టీ రావడానికి దిశా నిర్దేశం నిర్ణయించిన మహనీయుడు మాజీ ప్రధాన మంత్రి భారతరత్న అటల్‌బిహారి వాజ్‌పేయి జయంతి ఉత్సవాలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉట్నూర్ నగరంలో శత జయం తి ఉత్సవాలు పురస్కరించుకొని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు శ్రీరామ్‌నాయక్, బీజేపీజిల్లా కార్యదర్శి కొండేరినరమేష్, మండల ప్రధాన కార్యదర్శి బింగి వెంకటేశ్, జిల్లా నాయ కులు బానోత్‌జగన్, బొడ్డుకిరణ్,మాజీ జడ్పీటీసీ సాడిగే గంగన్న, పవార్ దేవిదాస్,తన్నీరుసతీష్, సాయి, చంద్రశే ఖర్, లింగగౌడ్,కైలాస్, సంజీవ్ పాల్గొన్నారు.

నేరడిగొండ: మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి వేడుకలు నేరడిగొండ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బీజేపీ మండల అధ్యక్షులు సాబ్లె సంతోష్‌సింగ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారత రాజకీయాల్లో భీష్మ పితామహుడిగా కీర్తి గడిచించిన అటల్ బిహారి వాజ్‌పేయి దేశంలో ఎన్నో సంస్కరణలు తెచ్చారని, ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో కార్గిల్ విజయం, అణు పరీక్ష నిర్వహించి దాయది పాకిస్థాన్‌కు, అగ్రరాజ్యాలకు దేశ సత్తాను చాటారని అన్నారు. ప్రధా నమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాలకు రోడ్డు సౌకర్యాన్ని కల్పిం చారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: దివంగత నేత దేశ ప్రధానమంత్రి అటల్‌బిహర్ వాజ్‌పాయి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని మండల బీజేపీ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలో దివంగత నేత వాజ్పేయి శతజయంతి వేడుకలను బిజేపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని సమస్యలపై అనర్గళంగా మాట్లాడి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశాని కి సుపరిపాలన అందించి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పతంలో నడిపించారని, ప్రజల్లో అత్యుత్తమ ప్రధాన మంత్రిగా ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మేకల వెంకన్న, మాజీ జడ్పీటీసీ కొత్త శంకర్, మాజీ ఎంపీపీ ఆత్రం నాగోరావ్, మాజీ సొసైటీ చైర్మన్ సూది నందు, నాయకులు నాణం రమణ, చట్ల ఉత్తం, చాకటి మహేష్, సూది వినాయక్, తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న నాయకులు

వేతనాలు అందక పశు వైద్యులకు ఇబ్బందులు


సమస్యలను వివరిస్తున్న 1962 సిబ్బంది

బోథ్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలో మూగ జీవాలైన పశువులకు వైద్యం అందించే సంచార పశు ఆరోగ్య అంబులెన్స్ 1962 సిబ్బందికి నాలుగు నెలలుగా వేతనాలు రాక తీరు ఇబ్బందులకు గురవుతున్నారు. తాము గ్రామీణ మారుమూల ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వపరంగా నాలుగు నెలల నుంచి వేతనాలు రాకపోవడం తో ఇబ్బందులకు గురవుతున్నామని సిబ్బంది వాపోతున్నారు. సంచార వాహనంలో పనిచేసే వెటర్నరీ డాక్టర్ పారవేటు డ్రైవర్ అటెండర్‌ల జీతాలు రాకపోవడం వల్ల పూట గడవడం కష్టంగా మారిందని వాపోతున్నారు. జీవీకే యాజమాన్యం వారు సకాలంలో వేతనాలకు సంబంధించిన నిధులను విడుదల చేయించాలని కోరుతున్నారు.

ఘనంగా శబరిమాత ఆలయ ప్రారంభోత్సవం

తలమడుగు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖోడద్ గ్రామంలో నూతనంగా నిర్మించిన సద్గురు శబరిమాత ఆశ్రమం ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ సద్గురువులు చూపిన సన్మార్గంలో నడుచుకోవాలని కోరారు. అధ్యాత్మిక మార్గం తోనే ఆనందమయ జీవితం లభిస్తుందన్నారు. అదే విధంగా శబరిమాత చూపిన మార్గంలో నడుచుకోవాలని కోరారు. కాగా అసంపూర్తిగా ఉన్న ఆశ్రమ భవన పనులు పూర్తి చేసి సహాయ సహకారాలు అందించిన మాజీ జడ్పీటీసీకి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమాత చిత్రపటంతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు చిలుకూరి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, బాబుఖాన్, ఆశ్రమ వ్యవస్థాపకుడు బాబురావు,చ చిలుకూరి రాధా బాయి, దేవిదాస్, ఉప సర్పంచ్ నారాయణరెడ్డి, విలాస్ యాదవ్, భక్తులు పాల్గొన్నారు.


శబరిమాత చిత్రపటంతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి


బస్టాండు పరిసరాలను పరిశీలించి సౌకర్యాలపై అధికారులతో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్


బస్టాండు ఎదుట ఆగి ఉన్న ఆటోలు


ఇచ్చోడ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులతో కళకళలాడుతున్న ప్రయాణ ప్రాంగణం

ఇచ్చోడ బస్టాండుకు మహర్దశ

• అద్భుతం.. ఆ ప్రయాణ ప్రాంగణం • ప్రయాణికులతో కళకళ


ప్రధాన రహదారి నుంచి బస్టాండ్ లోపలికి వస్తున్న ప్రయాణికులు

ఇచ్చోడ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రయాణ ప్రాంగణం వినియోగంలో లేక ప్రయాణికులు ఎండలో, వానలో ఇబ్బందులు పడటం అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు గమనించారు. నిరుపయోగంగా ఉన్న ప్రయాణప్రాంగణాన్ని ఉపయోగంలోకి తేస్తే గ్రామస్థులు, ప్రయాణికుల బాధలు తీరుతాయని ఆలోచించారు. ప్రయాణ ప్రాంగణం అభివృద్ధికి తాము ఏం చేయాలో చర్చించారు. చివరికి ప్రయాణ ప్రాంగణాన్ని శుభ్రపరిచి అధికారులత చర్చించి వసతుల కల్పనతో పాటు బస్సులు ఆగేలా చేశారు. ఇదంతా ఇచ్చోడలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బస్టాండు పునర్ వినియోగంలోకి రావడం ఇచ్చోడ పట్టణ ప్రజల ప్రగతి కార్యక్రమం.

40ఏళ్ల తర్వాత బస్టాండుకు కళ

దాదాపు 40ఏళ్ల తరువాత ఇచ్చోడ ఆర్టీసీ బస్టాండు వినియోగంలోకి రావడం సంతోషకరం.. ఎన్నో ఏళ్ల నుంచి నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండు ప్రయాస ప్రయాణాల దృష్ట్యా వినియోగంలోకి తీసుకురావడం హర్షనీయమని మండల కేంద్రవాసులు, ప్రయాణీకులు అన్నారు. గతంలో ఊరికి చివరన ఉండటంతో బస్టాండు నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం ఊరి మధ్యలో ఉన్న బస్టాండులో బస్సులు నిలుపుతుంటే వాహ్.. ఇచ్చోడ బస్టాండ్ అంటూ ప్రయాణికులు, మండల ప్రజలు మురిసిపోతున్నారు. ఇటు ఆదిలాబాద్ జిల్లా అటు నిర్మల్ జిల్లాలు, సిరికొండ, బజార్‌హత్నూర్, బోథ్ మండలాల మధ్యలో ఉన్న పట్టణం ఇచ్చోడ బోథ్ నియోజకవర్గ, మహారాష్ట్ర ప్రజలు జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే ఇచ్చోడ బస్టాండు మీదుగా వేళ్లాల్సిందే.. బస్టాండు పునఃప్రారంభం కావడంతో ఇచ్చోడ పట్టణంలో ట్రాఫిక్ కుదుట పడటంతో పాటు చాలా మందికి ఉపాధి లభించడంతో పాటు, పట్టణ అభివృద్ధి సాధ్యపడుతుందని స్థానికులు వారి అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు.

వినియోగంలోకి ప్రయాణ ప్రాంగణం

ఇచ్చోడ మండల కేంద్రంలో ప్రయాణీకుల సౌలభ్యం కోసం 40 ఏళ్ల క్రితం ప్రయాణ ప్రాంగణం నిర్మించారు. ఈ ప్రయాణ పాంగణంలో బస్సులు నిలవకపోవడంతో మరుగున పడి పోయింది. అప్పటి నుంచి ప్రైవేటు పంచాయితీలకు, సంచార జీవులకు, అసాంఘిక కార్యకలాపాలకు ఆవాసంగా తయారైంది. దీంతో బస్టాండ్ ఇటీవల కాలంలో వినియోగంలోకి రావడంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


బస్టాండులో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు


కుభీర్‌లో ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు


కేక్ కట్ చేస్తున్న ఛైర్మన్ ఈశ్వర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలేటి


ఎడ్‌బిడ్‌లో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం


సుర్జాపూర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన భక్తులు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు


కేక్ కట్ చేస్తున్న బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి



చర్చికి వెళ్లేందుకు సిద్ధమైన చిన్నారులు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్ సోదరులు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులు తమ పవిత్ర క్రిస్మస్ పండు గను నూతన వస్త్రాలు ధరించి చర్చులకు వెళ్లారు. కరుణామయుడైన ఏసుప్రభువును ప్రార్థించారు. పిల్ల, పెద్దలు సుఖశాంతులతో ఉండాలని ప్రభువును ప్రార్థించారు. గాజులపేట్, వెంకటాపూర్, గొల్లపేట్‌లోని లివింగ్ చర్చిలకు వెళ్లి పవిత్ర ప్రార్థనలు చేశారు.

హాజరైన ఎమ్మెల్యే ఏలేటి..

నిర్మల్‌లోని గాజులపేట్, వెంకటాపూర్‌లోని నిస్సి చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. క్రైస్తవులకు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేశారు. పిల్లలు, పెద్దలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. ఆయనతో పాటు నాయకులు రావుల రాంనాథ్, నారాయణ్ రెడ్డి, నరికెల గంగన్న, తదితరులు వేడుకలకు హాజరైన వారిలో ఉన్నారు. అలాగే మున్సిపల్ ఛైర్మన్ జి. ఈశ్వర్ గొల్లపేట్ ది లివింగ్ క్రిస్ట్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేశారు. ఏసు ప్రభువు బోధనలు అనుసరించాలన్నారు. కౌన్సిలర్ కొండా నబితా శ్రీధర్ ఛైర్మన్ వెంట ఉన్నారు.

ఖానాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి సహా ఖానాపూర్, కడెం మండలాల్లోని సుర్జాపూర్, బీర్నంది, బెల్లాల్, ఎల్లాపూర్, సత్తనపల్లి, పెంబి, రాజుర, బిలీవర్స్, లివింగ్ క్రైస్ట్, ఏఎంఎం చర్చిలలో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు దేదీప్యమానంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని చర్చిలలో ఉదయం ఐదు గంటల నుండి ప్రత్యేక ఆరాధనలు చేశారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా సుర్జాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ హాజరై క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేర్వేరు కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజ గంగన్న, పట్టణ అధ్యక్షుడు గౌరీకర్ రాజు, నాయకులు కొక్కుల ప్రదీప్, శనిగారపు శ్రావణ్, అడిదెల మహేందర్, బూసి నరేందర్, రాకేష్, పాస్టర్లు ప్రవీణ్, కిరణ్ కుమార్, సెక్రటరీ రవి కుమార్, స్టూవర్ట్ క్రాంతి కుమార్, రవికాంత్, ఆశీర్వాదం, జాన్ వెస్లీ, విలియమ్స్, హెలెన్ సూర్యప్రకాష్, సుశీలమ్మ, కనికరమ్మ, శాంతి కుమార్, సిమియోన్, దేవదాసు, చంద్రయ్య, గంగన్న, డేవిడ్, రాజ్ కుమార్, రవి తదితరులున్నారు.

దిలావర్‌పూర్: మండలంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దిలావర్‌పూర్, కాల్వ, సముందర్ పల్లి, సిర్గాపూర్, న్యూ లోలం గ్రామాల్లో ఉన్న చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా చర్చిల ఫాదర్లు ఆధ్యాత్మిక సందేశాన్ని ఇచ్చారు.

కుభీర్ : మండల కేంద్రంలో బుధవారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా చర్చికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చి ఫాస్టర్ బైబిల్ విశిష్టతలను తెలియజేశారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కుంటాల: కుంటాల మండలంలో బుధవారం క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కల్లూర్, అందకూర్ గ్రామాల్లోని చర్చిలలో గా డ్ పాదర్ ఇచ్చిన సందేశాలను క్రైస్తవ సోదరులు విన్నారు. చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు.

ముథోల్: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఎడ్‌బిడ్, తరోడా, ఆష్ట తదితర గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం వేళల్లో నూతన వస్త్రాలు ధరించి చర్చిలో ప్రార్థనలు చేశారు.

మాదాపూర్ చర్చిలో..

సోన్: మండలంలోని మాదాపూర్ బేతాల్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. మాదాపూర్ బేతాల్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు మార గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


సముందర్‌పల్లిలో క్రిస్మస్ వేడుకలు


సుర్జాపూర్‌లో మాట్లాడుతున్న జాన్సన్ నాయక్


పోలీస్ స్టేషన్‌లో ఉన్న పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్

వడ్యాల్‌లో అక్రమ ఇసుక దందా

• పదే పదే పట్టు బడుతున్నా మారని వైనం
• ఊరుమీద టెండర్ వేశామని తహసీల్దార్‌కు సమాధానం
• అధికారులపై స్థానిక లీడర్ల ఒత్తిళ్లు

లక్ష్మణచాంద, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్యాల్ గ్రామంలో అక్రమ ఇసుక దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. అక్రమ ఇసుక దందా చేయకూడదని తహసీల్దార్ జానకి వాదిస్తే మేము గ్రామంలో టెండర్ వేశామని ఇసుక దందా చేసే వ్యక్తి బుధవారం ఉల్టా సమాధానం ఇవ్వటం చర్చనీయాంశమైంది. అధికారుల సమాచారం ప్రకారం వడ్యాల్ వాగులో నీటిని తోడి మరీ ఇసుక దందా కొనసాగిస్తున్న సమాచారం తెలుసుకుని రెవెన్యూ అధికారులు అకస్మాత్తుగా దాడి చేసి మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నారు. అక్రమ ఇసుక దందా చేయకూడదని వాదిస్తే మేము ఊరుమీద టెండర్ వేశామని ఉల్టా సమాధానం ఇచ్చారు. దీంతో తహసీల్దార్ జానకి ఎస్సై సుమ లతకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసు సిబ్బందిని పంపి ఒక ఇసుక ట్రాక్టర్, మరొక ట్రాక్టర్ (ఇంజిన్)ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరో ట్రాక్టర్ ఏమైందనే ప్రశ్నార్థకమైంది. కాకపోతే పదే పదే ట్రాక్టర్లు పట్టుబడుతున్నా ఫైన్ వేసి సరిపెడుతున్నారే తప్పా ఒక్క ట్రాక్టర్ సీజ్ చేయటం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ట్రాక్టర్ పట్టుకోవటంతో స్థానికంగా గల కొందరు లీడర్లు అధికారులకు ఫోన్ చేసి సతాయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో పై అధికారుల ఆదేశాలు పాటించాలా లోకల్ లీడర్ల ఒత్తిడికి తలొగ్గాలో తేల్చుకోలేక మండల స్థాయి అధికారులు సతమతమవుతున్నారు. ఏదిఏమైనా ఇసుక దందా దారులు అధికారులను కూడా ఒత్తిడి చేసే స్థాయికి ఎదగడం గమనించదగినది.


పిచ్చి మొక్కలకు నిలయం.. పల్లె ప్రకృతి వనం


గొల్లగడ్ పల్లె ప్రకృతి వనం

భీంపూర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు ఆనందాన్నిచ్చేలా పల్లె ప్రకృతి వనా లను నిర్మించింది. అన్ని వసతులు కల్పిస్తూ పల్లె ప్రకృతి వనాలను అందంగా తీర్చిదిద్దారు. కాని నేడు ఆ పల్లె ప్రకృతి వనాలు ఆహ్లాదం ఏమో కాని పిల్లలు అందులోకి వెళ్లేందుకు భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పల్లె ప్రకృతి వనాలపై పర్యవేక్షణ లేక పోవడంతో అవి అడవుల్లాగా మారిపోతాయి. పల్లె ప్రకృతి వనంలో అడుగు పెట్టేందుకు వీళ్లేకుండా మారాయి. మండలంలోని గొల్లగడ్ గ్రామంలో గతంలో నిర్మించిన పల్లె ప్రకృతి వనం ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది. ఆ ప్రకృతి వనంలో గడ్డి, ముళ్ల పొదలు పెరిగి పోయి దర్శనం ఇస్తున్నాయి. ఈ వనం పక్కనే పాఠశాల ఉంది. విద్యార్థులు ప్రకృతి వనంలోకి వెళ్లేందుకు భయపడుతున్నారు. పల్ల ప్రకృతి వనం శుభ్రంగా లేకపోవడంతో విషపు జంతువులు అందులో తిరిగే ఆస్కారం ఉన్నందున పాఠశాల విద్యార్థులు వెళ్లలేకపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు జోక్యం చేసుకుని పల్లె ప్రకృతి వనాలను తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు.


ముళ్ల పొదలుగా గొల్లగడ్ ప్రకృతి వనం

andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.7 • కనిష్ఠం 19.5





అమృత్‌కు గ్రహణం

- మూలుగుతున్న కేంద్రం నిధులు
- సమన్వయ లోపంతో జిల్లాలో నిలిచిన పనులు
- ఓహెచ్ఎస్ఆర్, పైప్‌లైన్ల నిర్మాణాలకు నిధులు
- నిర్మల్ మున్సిపాలిటీలో తాగునీటి పథకానికి శాపం

నిర్మల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం పురపాలక సంఘాలలో తాగునీటి అవసరాలను శాశ్వతంగా పరిష్కరించే అమృత్ పథకం కింద నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా లక్షన్నర దాటిన నిర్మల్ మున్సిపాలిటీ ప్రజల తాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారానికి నిధులు మంజూరు అయ్యాయి. జిల్లాలోని నిర్మల్ సహా భైంసా, ఖానాపూర్ పురపాలక సంఘాలకు సుమారు 100 కోట్లకు పైగా అమృత్ పథకం కింద నిధులు మంజూరు అయ్యాయి. ఒక నిర్మల్ మున్సి పాలిటీకే 62 కోట్లు ఈ పథకం కింద మంజూరు చేసి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ పనులు సాగటం లేదు. అమృత్- 2 కింద ఈ నిధులు మంజూరు చేశారు. పనుల నిర్వహణకు సంబంధించి అధికారులు టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అయితే పనులు ఇంకా ప్రారంభం కాలేదు. అక్కడక్కడ పైపులు మాత్రం పడేశారు. అధికారులు కాంట్రాక్టర్ల నడుమ సమన్వయ లోపం కారణంగానే ఈ పరిస్థితి నెలకొన్నట్లు చెబుతున్నారు.

జిల్లా కేంద్రంలోని గాంధీపార్క్‌లో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ఇదే





అమృత్- 2 కింద పైప్‌లైన్‌లు వేసేందుకు సిద్ధంగా ఉంచిన పైపులు

రూ.62 కోట్లు మంజూరు

జిల్లావ్యాప్తంగా అమృత్ పథకం కింద మంజూరైన పనులకు సంబంధించి నిధుల ఖర్చుకు అధికారులు ప్రణాళిక ఖరారు చేసి ఖర్చు కూడా చేస్తున్నారు. అయితే నిర్మల్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ప్రధానంగా తాగునీటి అవసరాలను తీర్చేందుకు అమృత్ పథకం అమలు చేస్తున్నారు. మిషన్ భగీరథ కింద పనులు చేపట్టని ప్రాంతాలను గుర్తించి అమృత్ పథకం కింద తాగునీటి అవసరాలను తీర్చే పనులను చేపట్టాల్సి ఉంది.

ఓహెచ్ఎస్ఆర్, పైప్‌లైన్ పనులకు అవకాశం

మిషన్ భగీరథ కింద ఇంట్రా విలేజ్ పైప్‌లైన్ పనులతో పాటు అవసరమైన చోట్ల ఓవర్‌హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్‌లు నిర్మించేందుకు ఈ పథకం కింద నిధులు ఖర్చు చేసే అవకాశం ఉంది. నిర్మల్ పట్టణంలో మిషన్ భగీరథ కింద పనులు చేపట్టని ప్రాంతాలు అయిన మంజులాపూర్, పీజీ కళాశాల ఏరియా సహా పట్టణంలో మరొక ట్యాంకు నిర్మాణం పూర్తి చేసే అవకాశం ఉంది. అలాగే చెడిపోయిన పైప్‌లైన్లను తొలగించడంతో పాటు పలుచోట్ల కొత్త లైన్లను ఏర్పాటు చేసే అవకాశం కూడా ఉంది. అయితే ఈ పనులకు సంబంధించి 62 కోట్లు అధికార యంత్రాంగం చేతిలో ఉన్నప్పటికీ పనులు జరగకపోవడంపై అనేక ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాల్సిన శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు అధికారులను ఆదేశించి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



నిత్యాన్నదానం కొనసాగించండి

- నూతన కమిటీని కోరిన నిర్వాహకులు



సాయిబాబా ఆలయంలో ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : గండిరామన్న సాయిబాబా ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమం కొనసాగించాలని నిర్వాహకులు నూతన కమిటీని కోరింది. లక్కడి జైపాల్‌రెడ్డి, ఉప్పుల నందు, శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం ఆలయంలో నిత్యాన్నదానం నిర్వహించారు. ఇప్పటి వరకు సహకరించిన దాతలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా స్థాయి శిశు వర్గ ఖేల్ కూద్‌లో

ముథోల్ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన ముథోల్ శిశు మందిర్ విద్యార్థులు

ముథోల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : భైంసా కిసాన్ గల్లీ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి శిశువర్గ ఖేల్‌కూద్ (ఆటల పోటీలు)లో ముథోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 4వ, 5వ తరగతి విద్యార్థులు పాల్గొని అనేక అంశాల్లో మొదటిస్థానంలో నిలిచి విభాగ్ స్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్లు ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. వీరు జనవరి 4, 5వ తేదీలలో భైంసా సుభద్ర నిలయం శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో జరిగే విభాగ్ స్థాయి ఖేల్‌కూద్‌లో పాల్గొంటారని తెలిపారు. గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల వెంట ఆచార్యులు, తదితరులు ఉన్నారు.

ఉర్దూ విద్యార్థులకు టెట్ స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ తన సొంత ఖర్చులతో ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు టెట్ స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేశారు. మొహమ్మదీయ హైస్కూల్ యాజమాన్యం మొహమ్మద్ అబ్దుల్ మతిన్, సిరాజుద్దీన్, ఖీజర్, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌డ్యాంలో పడి ఒకరి మృతి



భోజరాం మృతదేహం

కుంటాల, డిసెంబరు, 25 : (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కల్లూరు బ్రిడ్జి సమీపంలో గల చెక్‌డ్యాంలో పడి నర్సాపూర్ మండలం బూర్గుపల్లి గ్రామానికి చెందిన జాదవ్ భోజరాం పటేల్ (53) మృతి చెందినట్లు ఎస్సై భాస్కరచారి తెలిపారు. ఎస్సై కథనం మేరకు భోజరాం పటేల్ మద్యానికి బానిసై కొంత కాలంగా కుటుంబ కలహాలతో కల్లూరులో ఉండేవాడని, మద్యం తాగుతూ తిరిగేవాడని బుధవారం కల్లూరు బ్రిడ్జి సమయంలో చెక్‌డ్యాం వద్ద షర్టు, ప్యాంటు విడిచి కాలకృత్యాలు వెళ్లి జారిపడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

డివైడర్‌ను ఢీ కొని యువకుడి మృతి



సంఘటన స్థలంలో అమోల్ మృతదేహం (ఇన్‌సెట్‌లో ఫైల్‌ఫొటో)

భైంసా, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : భైంసా పట్టణంలో గురువారం మధ్యాహ్న వేళలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని సిద్ధార్థ నగర్ కాలనీకి చెందిన దగ్డే అమోల్(31) కూలి పని చేసుకుంటు కాలోనిలో నివాసం ఉంటున్నాడు. అదే కాలనీలో ఓ ఫంక్షన్‌కు సంబంధించి వస్తువుల కోసం మార్కెట్‌కు ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. శివాజీచౌక్ సమీపానికి చేరుకోగానే ద్విచక్రవాహనం అదుపు తప్పి డివైడర్‌కు ఢీ కొన్నాడు. ఈ ఘటనలో రాహుల్ తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు మృతదేహం అందించారు. మృతునికి భార్య, కుమారుడున్నాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

పాఠాలు చెబుతూ సమగ్రశిక్షా ఉద్యోగుల నిరసన

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : సమగ్రశిక్షా ఉద్యోగులు బుధవారం రోడ్డుపై పాఠాలు చెబుతూ నిరసన వ్యక్తం చేశారు. డిమాండ్ల సాధన కోసం సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరసన దీక్ష 16 రోజుకు చేరింది. తమ సమస్యలు సానుకూలంగా పరిష్కరించాలని కోరారు.

నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

లక్ష్మణచాంద, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బుధవారం అన్నారు. మండలంలోని వద్యాల్ నుండి వద్యాల్ తండా వరకు నూతనంగా నిర్మించే బీటీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి 2.25 కోట్ల ఐటీడీఏ నిధులను కేటాయించినట్లు తెలిపారు. నియోజకవర్గంతో పాటు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయిండ్ల భూపాల్ రెడ్డి, అద్వాల రమేష్, సరికెల గంగన్న, సురకంటి ముత్యంరెడ్డి, జీవన్‌రెడ్డి, వేణుగౌడ్, తదితరులు ఉన్నారు.

బీటీ రోడ్డును ప్రారంభించిన ఏలేటి

నిర్మల్ రూరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వెంకటాపూర్ నుండి నిస్సి చర్చి వరకు రూ. 1.60 కోట్ల రూపాయలతో నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్డును ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, నారాయణ రెడ్డి, హరీష్ రెడ్డి, సరికెల గంగన్న, టాక్కూరి సత్యనారాయణ, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి

సోన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : సోన్ మండలం ఎస్సారెస్పీ ప్రాజెక్టు సరస్వతి కెనాల్ ద్వారా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సరస్వతి కెనాల్ ఆయకట్టు రైతుల పంటల సాగు కోసం నీటిని దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార గంగారెడ్డి, హరీష్ రెడ్డి, సరికెల గంగన్న, అశోక్, గోవర్ధన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఉదయ్, నర్సారెడ్డి, రాజేశ్వర్, నవీన్, నర్సయ్య, నరేష్, రైతులు, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సరస్వతీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

‘ఆశ్రమ పాఠశాల ఉద్యోగులకు

ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నాం’



భైంసా, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ గిరిజన, ఆశ్రమ పాఠశాలతో పాటు కస్తూర్బపాఠశాలలో పని చేస్తున్న ఉద్యోగులకు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ కార్యనిర్వాహక అధ్యక్షులు అంజాద్‌షేక్ అన్నారు. బుధవారం భైంసా పట్టణంలోని విశ్రాంతి భవనంలో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం విద్యార్థుల చదువు మధ్యలో ఉందని, ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని, ఈ సమయంలో చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమం అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో విద్యావ్యవస్థ నిరుగారిపోయిందన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు లేకుండానే ఇప్పుడు సమ్మె చేస్తున్న వారిపై భారం మోపి విద్యావ్యవస్థను నిర్వీర్య పరిచారన్నారు. కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 11వేల మంది రెగ్యూలర్ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం జాబ్‌క్యాలెండర్ ద్వారా మరిన్ని ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళులు



నిర్మల్ కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మాజీ ప్రధాని, బీజేపీ అగ్రనేత స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నివాళులర్పించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేశారు. నిబద్ధత గల రాజకీయ దురంధరుడు వాజ్‌పేయి అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన హయాంలో దేశం గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. నాయకులు పాల్గొన్నారు.

తరోడాలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

ముథోల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తరోడా గ్రామంలో బుధవారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్. అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దళిత సంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఈ దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షాని వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని వెంటనే దేశ ప్రజలకు అంబేద్కర్ సాక్షిగా క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాదులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం →



భూమి కోసం 3వ రోజు దీక్ష

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట బాధితుడు జాదవ్ మోతిరాం బుధవారం 3వ రోజు దీక్ష కొనసాగించాడు. గత ప్రభుత్వం ఎకరంన్నర భూమిని క్రీడాప్రాంగణం ఏర్పాటు చేసిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు బర్కుంట గంగారాం మద్దతు ప్రకటించారు.

పాదయాత్రగా

టెంబుర్ని దర్గాకు భక్తులు

నర్సాపూర్(జి), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని టెంబుర్ని గ్రామంలో పురాతన గుంటం దేవుని దర్గాను దర్శించుకునేందుకు బుధవారం ముస్లిం భక్తులు పాదయాత్రగా వచ్చారు. సారంగాపూర్ మండలం బీరవెల్లికి చెందిన వీరు 20 కిలోమీటర్ల నుంచి నడుచుకుంటూ వచ్చారు. గుంటం దేవుడి దర్గాలో భక్తులు కులమతాలకు అతీతంగా పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు.

మనుస్మృతి ప్రతుల దహనం

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మాదిగల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మనుస్మృతి కాపీలను నాయకులు దగ్ధం చేశారు. బుధవార్‌పేట్ ఎస్సీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ... అంబేద్కర్ మూఢాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. నిగులపు లింగన్న, అడ్డిగ లక్ష్మణ్, కత్తి విష్ణు, నవీన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి

రక్తదానానికి సిద్ధం

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని ముస్లిం ఏక్తా సొసైటీ తెలిపింది. బుధవారం ఓ వ్యక్తికి రక్తం అవసరం కాగా వజీర్ ఖురేషితో రక్తదానం చేయించామని అధ్యక్షుడు షైక్ ముజాహిద్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ సాజిద్ తెలిపారు. వాట్సాప్ గ్రూపుల్లో సమాచారం అందిస్తే తమ సంఘం రక్తదానం అందిస్తుందని వారు పేర్కొన్నారు.

27న ట్రేడ్ యూనియన్ మహా సభలు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 27న సెంట్రల్ ట్రేడ్ యూనియన్ జిల్లా 7 మహాసభలు నిర్మల్ టీఎన్జీవో భవనంలో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కార్యదర్శి కే. రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలకు రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ హాజరు కానున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో కలిగే అనర్థాలను సభల్లో చర్చిస్తామన్నారు. అన్ని రంగాలకు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

ప్రభుత్వ న్యాయవాదిని

కలిసిన ఆప్ నాయకుడు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన శుభకరణ్‌ను ఆప్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.